జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 05 ఫిబ్రవరి 2026 పేజీలు : 14








2 లో..

## కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి: ఉత్తమ్ పద్మావతి రెడ్డి

# పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభివృద్ధికి అండగా నిలవాలి

- వచ్చే బడ్జెట్లో లక్షలాది ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
- 20,000 కోట్లతో 100 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం
- ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా నిధులు విడుదల
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదు బస్సులకు ఓనర్లను చేస్తాం
- బి ఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- మిర్యాలగూడ సభలో సిఎం రేవంత్ రెడ్డి






మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ):

అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దూసుకు పోతున్నామని తెలివైన పట్టణ ప్రజలు అభివృద్ధికి అండగా నిలిచేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. బుధవారం నల్లగొండ జిల్లా మి ర్యాలగూడ మం డలంలోని గూడూరు వద్ద ఏర్పాటుచేసిన ప్రజా పాలన – ప్రగతి బాట బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మున్సిపల్ ఎన్నికల ...మిగతా 2లో

## బిజెపికి బిగ్ షాక్ హస్తం గూటికి సత్యం



చండూరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని బిజెపి పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుధవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి,మొగుదాల దశరథ, కోయిగూర శంకర్, మొగుదాల శేఖర్,ప్రశాంత్,మొగుదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



6

## 11వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారం

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా బిజెపి 11వ డివిజన్ న్యూ మారుతి నగర్, తెలంగాణ కాలనీ ,చంద్రపురి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మంది ఫోన్లు చాటుగా వినే లుచ్చా..

# జాతిపిత ఎట్లా అయితడు...!

కెసిఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

11





7

## మిర్యాలగూడను జిల్లా చేయండి.. అభివృద్ధికి నిధులు ఇచ్చి ఆదుకోండి..

# నక్కజిత్తుల భాస్కర్ రావు... నీ వీపు చింతపండు అయితాది జాగ్రత్త...!

## మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేకి ముఖ్యమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ):**

నమ్మి ఆశ్రయమిచ్చిన జానారెడ్డికి వెన్నుపోటు పొడిచిన నక్కజిత్తుల మాజీ ఎమ్మెల్యే భాస్కరరావ్.. కాంగ్రెస్ అభ్యర్థులను బెదిరిస్తే వళ్ళు చింతపండు అయితది అని సభావేదిక నుండి గట్టి హెచ్చరిక చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా



పాలన – ప్రగతి బాట సభలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవడయ్యా భాస్కరరావ్ జానారెడ్డి చెప్పులు,సీసాలు మోసిన వాడన్నారు.తన కుమారుడ్ని కాదని మిర్యాలగూడ ఎమ్మెల్యే సీటు ఇస్తే, ఇక్కడి ప్రజలు భుజాన ఎత్తుకొని గెలిపించారని కానీ గెలిచిన వెంటనే కార్యకర్తల ఆత్మగౌరవాన్ని ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ కాళ్ల వద్ద తాకట్టు పెట్టి మోసం చేసిన నక్కజిత్తుల వాడు భాస్కరరావు అని అన్నారు. ఉప ఎన్నికల్లో ఆశ్రయమిచ్చిన గురువు జానారెడ్డిని ఓడించేందుకు ప్రచారం చేసిన నీచుడని అన్నారు. అలాంటివాడు మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన కాంగ్రెస్ అభ్యర్థులను విత్ డ్రా చేసుకోవాలంటూ బెదిరిస్తున్నాడని, కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే వళ్ళు చింతపండు అవుతుందని, నిన్ను కాపాడేందుకు ఏ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు రారని గట్టిగా హెచ్చరించారు. ఎగస్ట్రాలు చేస్తే వొళ్ళు చింతపండు చేసి ఖమ్మం పంపిస్తామంటూ గట్టిడోసు ఇచ్చాడు. దీంతో సభా ప్రాంగణం అంతా కేరింతలతో మారు మోగిపోయింది. ఇలాంటి నక్కజిత్తుల భాస్కర్ రావ్ తిరిగి ఓట్ల కోసం ప్రజలకు దగ్గరకు వస్తున్నాడని ఇలాంటి నాయకుడిని దగ్గరకు రానివ్వ వద్దంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి: ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కాంగ్రెస్‌తోనే పురపాలక అభివృద్ధి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తునాం కృష్ణ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డులో తునాం కృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.



# పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభివృద్ధికి అండగా నిలవాలి

**వచ్చే బడ్జెట్లో లక్షలాది ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం**

**20,000 కోట్లతో 100 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం**

**ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా నిధులు విడుదల**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదు బస్సులకు ఓనర్లను చేస్తాం**

**బి ఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు**

**– మిర్యాలగూడ సభలో సి ఎం రేవంత్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలోరాష్ట్రంలోనే మొట్టమొదటిగా మిర్యాలగూడ వేదికగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా 200 కోట్ల వ్యయంతో మిర్యాలగూడలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం చేసిన పాలన లోపాలను, అవినీతినిఎండగడుతూనే ప్రభుత్వం అమలు చేసిన, రాబోయే రోజుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులను వివరించారు.
రాబోయే ఏప్రిల్ నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందని,మొదటి సమరం మిర్యాలగూడ నుండిప్రారంభమైందన్నారు.గత రెండేళ్లలో పేదలు, గిరిజన , బడుగు, బలహీన వర్గాలు ,మహిళలు ,యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజల ఆలోచన చేయాలన్నారు.
గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని 10 సంవత్సరాలు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యంఇస్తున్నామన్నారు.అంతకుముందు ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్లకు అమ్ముకోనడమే కాకుండా, పశువుల దానాకు పనికి వచ్చేదన్నారు.సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నాయన్నారు. గృహజ్యోతి కింద వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణ గా మారిందన్నారు.అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ అని అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయన్నారు. ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్లులు కలిగిన ప్రాంతంగా మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయలు ఇచ్చామని,
రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6,000 చొప్పున ఒకేరోజు 9,000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తామన్నారు. దేశంలోనే లక్ష పదివేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, దానితోపాటు స్వయం సహాయక సంఘాల మహిళలను వెయ్యి బస్సులకు యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దన్నారు.ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అందిస్తున్నామన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒక్కోటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని,ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామన్నారు. గతం ప్రభుత్వం ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.తమ ప్రభుత్వం మొదటి విడతలొనే నియోజకవర్గానికి 22,500 కోట్ల తో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగాఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతున్నారని ఏప్రిల్ లో నూతన బడ్జెట్ లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యతతీసుకుంటు న్నామన్నారు.
రాష్ట్రం లోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను,2 ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామన్నారు.70 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించా మన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ లలో అభివృద్ధి కోసం 17,472 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని,ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2,028 కోట్లు ఖర్చు చేశామన్నారు.భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అలా జరగాలంటే స్థానికంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు,కార్పొరేటర్లు ఉండాలని కాబట్టి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడారు. సభాధ్యక్షుడు మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ అభివృద్ధికి నూతన మంజురీలకు పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు.
ఈకార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,తదితరులు ఉన్నారు.





# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)

గత 25 నెలలో అభివృద్ధి చూసి ఆశీర్వదించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మన మాట్లాడుతూ ఒకటి ఎనిమిది 9 12 10 వార్డులో ఎన్నికలకు ప్రచారంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందయన్నారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే చైర్మన్ కావాలన్నారు. అందుకు 12 స్థానాలు 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలన్నారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ, నాయకులు సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దూసరి మురళి, బీజన భాస్కర్, ముదిగొండ శ్రీకాంత్, పోరిల సతీష్, జట సిద్ధులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చులపై అవగాహన కార్యక్రమం



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి)

2026లో జరగనున్న 2వ సాధారణ పురపాలక ఎన్నికల నేపథ్యంలో బుధవారం పోచంపల్లి మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల నిర్వహణ, నిబంధనలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎస్.ఐ భాస్కర్ రెడ్డి, మేనేజర్ నిర్మల, సీ. అసిస్టెంట్లు, ఎన్నికల ఆడిట్ అబ్జర్వర్లు విక్రమ్ కుమార్, శ్రావణి తదితర అధికారులు పాల్గొన్నారు.

### వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా

ఆలేరు ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి )



మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేస్తే ఒకటో వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇంటిటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో అభివృద్ధి ఆలేరులో జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి ఏమైనా జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, శ్రీలత కృష్ణ ,నరేందర్ ,నిర్మల, వసుంధర శంకర్, చింటూ తరుణ్ బన్నీ విక్రమ్ ,రాజేష్, మధు, శివ సాయి మధు బన్నీ తదితరులు పాల్గొన్నారు

# మొక్కితే వరాలు ఇచ్చే దేవుడు సైదులు బాబా

**ఆదాయం ఫుల్ అభివృద్ధి నిల్**

**దర్గా సంవత్సర ఆదాయం కోటి, భక్తులకు సౌకర్యం కోసం ఖర్చు సూన్యం**

**దాతల సహకారంతోనే దర్గా అభివృద్ధి**


**దర్గా అభివృద్ధి లో డెక్కన్ సహకారం సు స్పష్టం**

**కలెక్టర్ ఆదేశించినా కనిపించని ధరల పట్టిక**

**ఉర్సు ముందు నిధులు ప్రకటన, తరువాత కనిపించని అనుమాలు**

పాలకవీడు, జనవరి 4(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని జానపహాడ్ దర్గాలో ప్రతి శుక్రవారం, ఆదివారం లలో భక్తులు తమ మొక్కులు తీర్చుకొనేందుకు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి సంవత్సరం జనవరి లో మూడవ వారం ఉర్సు జాతర మహోత్సవం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ కి చేరువలో తెలంగాణాలో ని కృష్ణా



నదికి దగ్గరలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కుల, మతాలకు అతీతంగా, . నమ్మిన భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా, మత సామరస్యానికి ప్రతీకగా జాన్ పహాడ్ సైదులు బాబా కు ఘనమైన చరిత్ర ఉంది. భక్తులు తమ కోర్కెలు తీరితే కందూరు పేరిట మొక్కులు చెల్లించుకుంటారు. సంతానం లేని వారు సంతానం కలిగితే సైదులు బాబా పేరును పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తుంటారు. సుమారు 400 ఏండ్ల పైబడి చరిత్ర ఉన్న ఈ జాన్ పహాడ్ దర్గా అసంఖ్యకమైన ప్రజల అపారమైన భక్తి శ్రద్ధలతో పూజిస్తున్న ఈ సైదులు బాబాకి 57ఎకరాల వ్యవసాయ భూమి పాలకవీడు మండల కేంద్రంలో ఉన్నది. ఈ యొక్క భూమి నుండి వచ్చే కౌలు దర్గాకు వచ్చే ఆదాయం. 1987లో తెలంగాణ వక్ఫ్ బోర్డు అధీనంలో కి తీసుకోవటం జరిగింది.వక్ఫ్ బోర్డు అధినంలో కి వెళ్లిన దగ్గరనుండి ఇప్పటివరకు వక్ఫ్ బోర్డు వారు దర్గా అభివృద్ధకి ఎలాంటి నిధులు కేటాయించటం లేదు. దర్గా హుండీ నుండి వచ్చిన ఆదాయం తీసుకొని పోవటం తప్ప ఒక్క రూపాయి దర్గా అభివృద్ధి కి గాని, భక్తుల సౌకర్యం కోసం వినియోగించింది లేదు.

### దర్గా నిర్వహణకు వేలం పాట

వక్ఫ్ బోర్డు అదీనం లో కి వెళ్లినదగ్గరనుండి సంవత్సరం, వారం పాటలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఈ దర్గా యొక్క వారం పాట రెండు లక్షలు, సంవత్సరం పాట కోటి రూపాయలుగా నడుస్తున్నది. ఈ యొక్క పాట దక్కించుకోవడం కోసం గుత్తేదారులు పోటీపడి ఎక్కువగా పాడి పాట దక్కించుకొని ఆ యొక్క డబ్బులు సంపాదించడం కోసం భక్తులపై విపరీతమైన రేట్లు పెంచి భక్తుల నుంచి దోచుకోవటం ఎక్కువ అయిపోతుంది అని ప్రజలంటున్నారు. రెండు, మూడు హుండీలు పెట్టి బలవంతంగా హుండీలో డబ్బులు వేయాలి అని వసూల్ చేస్తుంటారని ప్రజలంటున్నారు. వారాలపాటయితే వారానికి రెండు లక్షల చొప్పున ఏ వారం డబ్బులు ఆ వారం వక్ఫ్ బోర్డు అధికారులుకు చెల్లించడం జరుగుతుంది.

### దర్గా అభివృద్ధికి నిధులివ్వని వక్ఫ్ బోర్డు

వారాల పాటలు, సంవత్సరం పాటలు నిర్వహించి గుత్తేదారుల నుంచి డబ్బులు వసూలు చేసుకోవడం తప్ప భక్తుల నుంచి వచ్చిన ఆదాయంలో ఏ ఒక్క రూపాయి కూడా దర్గా అభివృద్ధి కానీ, భక్తుల సౌకర్యార్థం కానీ వక్ఫ్ బోర్డు ఖర్చుపెట్టిన దాఖలాలు లేవు.

### లాభార్జని ధ్యేయంగా గుత్తేదారులు

కాంట్రాక్ట్ దక్కించుకోవాలని ఆలోచనతో వేలం పాటలు ఎక్కువ పాడి, దర్గా పాటను దక్కించుకొని వారు పెట్టిన ఖర్చు కంటే డబల్



సంపాదించాలని ఆలోచనతో ప్రతి చోటా రేట్లు పెంచి ఎక్కువ ధరలకు విక్రయించి, భక్తుల నుండి డబ్బులు రాబట్టటమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.

### దాతల సహకారంతో దర్గా అభివృద్ధి

జాన్ పహాడ్ దర్గా అభివృద్ధికి వక్ఫ్ బోర్డ్ వారు గాని, దర్గా కాంట్రాక్టర్ ద క్కించుకున్నవారుగాని సహకరించకపోయినా, భక్తులు తమ కోరికలు నెరవేరియాని విరాళాల ద్వారా కొంత అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ వారి సహకారంతో భక్తులకు స్నానాలు గదులు, దర్గా చుట్టూరా సిసి రోడ్డు, నాయి బ్రాహ్మణులకు షెడ్ ఏర్పాటు, వాటర్ ట్యాంకు, కుళాయిలు ఏర్పాటు మొదలగు కార్యక్రమాలు చేయడం జరిగింది. సజ్జాపురం చెందిన ఎర్రగొర్ల పెద్ద నారయ్య జ్ఞాపకర్థం వారి కుటుంబం వారు రెండు లక్షల రూపాయలతో సపాయి బాయి పూడిక తీయించడం జరిగింది. వరంగల్ కు చెందిన మా శక్తి సేవా సమితి వారు ఏ. శరత్ ఐఏఎస్ సోదరులు ఐదు లక్షల రూపాయలతో , దర్గాకు ముందు ఐరన్ మెటల్ తో భారీ షెడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఆదాని సిమెంట్ వారి సహకారంతో సఫాయివాయి వద్ద స్నానాలు గదులు నిర్మించటం జరిగింది.

### ధరల పట్టిక ఏర్పాటు చేయకపోవడం

జనవరి 13వ తారీకున జాన్ పహాడ్ దర్గాలోని జెపిఎస్ ఫంక్షన్ హాల్ లో ఉర్సు నిర్వాణకై అన్ని శాఖల వారితో సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో పలువురు ప్రజలు నాయకులు దర్గా దగ్గర ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ వక్ఫ్ బోర్డు అధికారులకు ధరలు పట్టికలు ప్రతి చోటా ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. జనవరి 23న ఉర్సు అయిపోయి రెండో శుక్రవారం వస్తున్నా గాని ఇంతవరకు ధరల పట్టిక పెట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. కలెక్టర్ మాటకే విలువ లేకుండా పోయిందా అని ప్రజలు అనుకుంటున్నారు.

### ఉర్సు ముందు ప్రకటిస్తారు.. నిధులు, తరువాత కనపడని పనులు

ఉర్సు ముందు ప్రభుత్వాలు దర్గా అభివృద్ధికి నిధులు 50లక్షలు, కోటి రూపాయలు ఇస్తున్నామని ప్రకటిస్తారు. ఉర్సు అయిపోయాక ఆ నిధులతో ఏమీ పనులు చేశారో వాటి ఆనుమాలు కూడా కనిపించట్లేదు అని ప్రజలు అంటున్నారు. ఉర్సు సందర్భంగా దర్గా పరిసరాలు అన్నీ శుభ్రం చేయడానికి జె సి బి, వాటర్ సప్లై కి నీటి ట్యాంకర్లు, ఉర్సు రోజు ట్రాఫిక్ కంట్రోల్ సెక్యూరిటీ ని,వచ్చిన అధికారులకు భోజనాలు అన్నీ డెక్కన్ సిమెంట్ వారే చూసుకొంటున్నారు కదా మరి ఆ నిధులు ఏమయ్యాయి అని ప్రజలు అనుకొంటున్నారు.ఏదేమైనా ఆ సైదులు బాబా సాక్షిగా దర్గా దగ్గర దోపిడీ జరుగుతున్నది అన్నది ప్రజలే రిగిన సత్యం, జరుగుతుంది నిత్యం, అది ఆపేటందుకు సైదులు బాబానే గత్యం అంతవరకూ వేచి సూద్దాం అను నిత్యం.

# బీసీలకు రాజ్యాధికారంలో సమాన వాటా ఇవ్వాలి

## బీసీ అభ్యర్థిపై అన్యాయ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించిన బీసీ బహుజనులు

**మోత్కూర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, రాజ్యాధికారంలో వాటా అడిగితే వెన్నుపోటు పొడుస్తున్న రాజకీయ ధోరణిని బీసీ బహుజనులు తీవ్రంగా ఖండించారు. ఎదుగుతున్న బీసీ నాయకత్వం అగ్రవర్ణాల పెత్తనానికి అడ్డుగా మారుతుందనే భయంతోనే బలమైన బీసీ అభ్యర్థిని పక్కన పెట్టారని ఆరోపించారు. బహుజనుల చెమటతో పార్టీలు నిర్మించుకుని, ఫలాలు అనుభవించే సమయంలో మాత్రం 'కులం' పేరుతో బీసీలను పక్కన పెట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా సామాజిక సమతుల్యత కంటే సంపన్న వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని స్పష్టమైందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఉన్న బలమైన బీసీ అభ్యర్థిని మోసం చేయడం అంటే ఆ అభ్యర్థిని మాత్రమే కాకుండా, మొత్తం బీసీ వర్గాన్ని అవమానించినట్టేనని తెలిపారు. అట్టడుగు వర్గాలకు సరైన ప్రతినిధ్యం లేని రాజకీయ వ్యవస్థను ప్రజాస్వామ్యం అని పిలవలేమని, అది కేవలం ధనస్వామ్యంగా మారుతోందని విమర్శించారు. బీసీలు 'బీ' గ్రేడ్ పౌరులు కాదని, రాజ్యాధికారంలో సమాన వాటాదారులని స్పష్టం చేశారు. గుండెల్లో దమ్మున్న నాయకుడిని కులం పేరుతో తొక్కేయడం ఎవరి వల్లా కాదని, తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. టికెట్ కోల్పోయింది ఒక వ్యక్తి కాదని, ఒక సామాజిక వర్గం ఆత్మగౌరవమేనని పేర్కొన్నారు. పార్టీ జెండాలు మోయడానికి బీసీలు కావాలి కానీ పదవులు అనుభవించడానికి మాత్రం అగ్రవర్ణాలే కావాలా? అని ప్రశ్నించారు. సామాజిక



న్యాయం అనేది వీరికి కేవలం ఎన్నికల మేనిఫెస్టోలోని అలంకారప్రాయమైన పదంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మోత్కూర్ నాయకులు మాట్లాడుతూ, బీసీ బహుజన ప్రజలంతా ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని, రాజ్యాధికారంలో తమ వాటా కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ మోత్కూర్ ఎడ్ల నరేష్, అన్నారు.

# కారు గుర్తుకు వేటువేసి కౌన్సిలర్ అభ్యర్థిని గెలిపించాలి



**ఆలేరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి )**

ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మొదటి వార్డు అభ్యర్థి పాకాల మౌనిక హరీష్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని మొదటి వార్డులో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఒకటో వార్డులో యువతకు ఉపాధి కల్పించాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని టబిఆర్ఎస్ ప్రభుత్వానికి గెలిపించినట్లు అయితే అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్ల పెల్లి కవిత, సరపు సంతోష్, మల్లేష్ ,వంశీ, విజయ, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం...

నాంపల్లి, ఫిబ్రవరి,04,(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని



సుంకిశాల గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య బుధవారం మండల విద్యుత్ శాఖ అధికారి శివ ప్రసాద్ రెడ్డి తో కలిసి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు తెలుసుకొనుటకు విధుల్లో తిరుగుతూ ఇండ్ల మీదుగా ఉన్న వైర్, విద్యుత్ స్తంభాల మార్పు, అవసరం ఉన్న చోట కొత్త స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల మార్పు చేర్పులు చేయాలని, లోవోల్టేజీ సమస్య రాకుండా చూడాలని అధికారులకు వివరించినారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికి 10000 రూపాయలు ఆర్థిక సాయం

**ఆలేరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో దుర్గమ్మ గుడి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొగలగాని నరసింహులుకు ముదిరాజ్ సంఘం నాయకులు పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదు వెంకటేష్, వట్టెపు సత్యనారాయణ , శ్రీశైలం, నర్సింలు, జాంగిర్, సాయికుమార్, పాల్గొన్నారు



# అభివృద్ధి చేసే వారికే ఓటేయండి

**హాలియా,ఫిబ్రవరి4(ప్రజా జ్యోతి)**



జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో హాలియా మున్సిపాలిటీని అభివృద్ధి చేసే పార్టీ అభ్యర్థికే ఓటేయ్యాలని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి అన్నారు.బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కంచంలోకి సన్న బువ్వ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని పేరొన్నారు.ప్రజల మధ్యలో ఉండి ప్రజల కోసం పోరాడే మీ అభ్యర్థి చింతల చంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, చిట్టిప్రోలు యాదగిరి,నిడదనూరు మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి,పాంపాటి శ్రీనివాస్ కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పాలకురాలిగా కాదు.. సేవకురాలిగా పని చేస్తా

## - చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి : బత్తుల వాణి విప్లవ్ గౌడ్



చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి ) ప్రజలకు పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పని చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల వాణి విప్లవ గౌడ్ తెలిపారు. బుధవారం 13వ వార్డులో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె గడపగడపకు తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అంతకుముందు తమ కులదైవమైన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆమె, అనంతరం 13వ వార్డులో ర్యాలీ చేపట్టారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న బత్తుల వాణి విప్లవ్ గౌడ్, కాంగ్రెస్‌తోనే వార్డు అభివృద్ధి సాధ్యమని, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కాల కుమార్, మార్గం నరసింహ యాదవ్, చెవగొని వెంకటేష్ గౌడ్, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మస్తాన్ బాబు, నాయకులు మొగదాల రాములు, కోడి కృష్ణ, భోదుల



యాదగిరి,అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు

# కామినేని వైద్య కళాశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





నార్కట్ పల్లి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి ):

: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని సందర్భంగా బుధవారం నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని కామినేని ఆసుపత్రిలో క్యాన్సర్ నివారణ పై పేషంట్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నార్కట్ పల్లి పట్టణంలో కామినేని మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డైరెక్టర్ లూథర్ మాట్లాడుతూ క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే నివారించడా నికి మందులు వచ్చాయని ఎలాంటి లక్షణాలు కనిపించినా ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుని వైద్యం మొదలుపెడితే మనిషి ప్రాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యాన్సర్ ను నివారించుకోవచ్చున్నారు. ఇలాంటి అంశాలపై గ్రామస్థాయి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ రామ్మోహన్. అబ్దుల్. శ్రీధర్. కాలేజీ విద్యార్థి విద్యార్థులు ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారి జాల వేణుగోపాల స్వామి గ్రామోత్సవం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి): రుక్మిణి సత్యభామ సమేతుడైన శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం దేవాలయ ప్రాంగణంలో హోమము, బలిహరణ, బుధవారం గోపలాయి పల్లి గ్రామంలో గ్రామోత్సవాన్ని పురవీధుల గుండా ఘనంగా వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. దేవాలయం చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కోలాటం, సన్నాయి,గ్రామ మహిళలు పాటలతో



డ్యాన్సులు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చ జయసుధ ముత్యాలు, ఉప సర్పంచ్ అరిగల మమత నరసింహ, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం,శివ, మాజీ వార్డ్ మెంబర్ మచ్చ నరేష్, వేణు, అల్లె కోటేష్, గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఎంజీయూ విద్యార్థి నాయకుల అరెస్టులు విద్యార్థి ఉద్యమాలపై ఉక్కుపాదమా



నార్కట్ పల్లి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో అర్ధరాత్రి సమయంలో విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ప్రకటన చేయకపోయినా తెల్లవారుజామున రాత్రి మూడు గంటల సమయంలో హాస్టళ్లలోకి వెళ్లి విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విద్యార్థి వర్గాలు మండిపడుతున్నాయి. అనంతరం విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ ప్రజల మధ్యకు రావాల్సిన నాయకుడు పోలీసు బలగాల అండతో పర్యటనలు నిర్వహించడం ఆయనకు విద్యార్థి ఉద్యమాలపై ఉన్న భయాన్ని చూపిస్తోందని ఆయనవిమర్శించారు. ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి అక్రమ అరెస్టులు చేయడం సరైన విధానం కాదని, ఇలాంటి చర్యలతో విద్యార్థి ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల అభిప్రాయాలు నిరసనలు ప్రజాస్వామ్యంలో భాగమని వాటిని అణచివేయాలని చూసిన నాయకత్వాలు చరిత్రలో నిలవలేదని హెచ్చరించారు. సంభాషణకు బదులుగా నిర్బంధాన్ని ఎంచుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని ఆయన అన్నారు. అరెస్టు చేసిన వారిలో ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ చారి, ఎస్ఎఫ్ఐ నాయకుడు కర్రెం రవికుమార్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**మహిళా సమాఖ్య నూతన భవనానికి భూమి పూజ**



నాంపల్లి, ఫిబ్రవరి, 04(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ. 10లక్షలు ప్రభుత్వ నిధులతో నిర్మించునున్న గ్రామ మహిళా సమాఖ్య నూతన భవనానికి గ్రామ సర్పంచ్ పెరికేటి రమేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు, గ్రామ వివోఏ, గ్రామ పెద్దలు యువకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు,కార్యకలాపాల కోసం ఈ భవనం పడుతుందని అన్నారు. భవన నిర్మాణ పనులను కృతజ్ఞతల పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీరాజ్ టెక్నికల్ అధికారి శ్రావణ్, వార్డు సభ్యులు రాజబోయిన రాజు, కాశీమల్ల జంగయ్య, పల్లేటి కర్ణాకర్, గ్రామ వివోఏ పసునూరి వెంకటమ్మ రవీందర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు పల్లేటి లక్ష్మమ్మ, గ్రామ పెద్దలు రాజబోయిన వెంకటయ్య, పగిళ్ల ఈదయ్య, మందలపు కోటయ్య, దండిగా లింగయ్య, పెరికేటి జగన్ ,పల్లేటి ఆంజనేయులు, ఉగ్గపల్లి నరసింహ, రాజబోయిన శ్రీరామ్, ఎడ్ల మహేష్, ఎడ్ల రాములు ,చేపూరి శ్రీను, పిల్లి పెద్ద ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో: సర్పంచి సుమిత రెడ్డి

చింతపల్లి ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) నాడు ఏకగ్రీవం నేడు గ్రామ అభివృద్ధికై పరుగులు.గ్రామాన్నీ ఎలాగైనా అభివృద్ధిపథంలో నడిపించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల బరిలో నిలబడ్డారు నల్ల సుమిత రఘుమరెడ్డి.కానీ గ్రామస్తులు మాత్రం ఏకధాటిమీద నిలబడి ఎన్నికలు నిర్వహించగకుండానే ఉక్కుమ్మడిగా ఉండి నల్ల సుమిత రఘువీరారెడ్డిని గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇప్పుడు గ్రామ ప్రజల నమ్మకాన్ని వొమ్ముకాకుండా నిత్యం గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు.ఇందులోనే భాగంగా బుధవారం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్యతో కలిసి సర్పంచి సుమిత రఘువీరారెడ్డి ఉపాధిహామీ పనులను ప్రారంభించారు.అనంతరం ఉపాధి కూలీలా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.తదనంతరం గ్రామంలో ఉన్న ప్రాధమిక పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులు సమయపాలన పాటించించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచి నల్ల సుమిత రఘువీరారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, వార్డు సభ్యులు,భారి ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర విద్యా నిలయం 33 వ వార్షికోత్సవ వేడుకలు......

మోతె ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ):

సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం లో 33 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యాసంస్థల ఎండి జానీ మీయ మాట్లాడుతూ..... గత 33 సంవత్సరాలుగా తమ



విద్యాసంస్థలను విజయవంతంగా నడిపిస్తున్నామంటే అందుకు ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రుల సహకారమేనని అన్నారు. అంతే కాకుండా గత కొన్ని సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంతోమంది విద్యార్థులకు కచ్చితంగా నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, గురుకుల, నవోదయ, సైనిక్, సీట్లు సాధించేలా విద్యార్థులకు కోచింగ్ అందిస్తామనిస్తున్నాము. అదే విధంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన అన్ని సామాజిక వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ద్రర లక్ష్మయ్య ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మీరంబి, అకాడమీ డీన్ అజారుద్దీన్, ప్రిన్సిపల్ సఫియా, డైరెక్టర్ సయ్యద్ మియా, ఆజాద్, సబిహా అంజు, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, డి రాములు, ఎన్ పుల్లయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## - వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : రావుల వసంత--స్వామి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రావుల వసంత--స్వామి ఓటర్లను అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 6వ వార్డులో గడపగడపకు తిరుగుతూ ఆమె





విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటా వెళ్లి ప్రజలను కలిసిన వసంత--స్వామి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత, పేదలకు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. ఈ పథకాలు నేరుగా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే 6వ వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తూ, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు షాక్



**మోత్కూర్ ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ మోత్కూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న మలిపెద్ది మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుజిలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మల్లారెడ్డికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ విధానాలు, నాయకత్వం తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా మోత్కూర్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలే తన నిర్ణయానికి కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు, నాయకత్వ లోపమే ఇలాంటి పరిణామాలకు దారి తీస్తున్నాయని స్థానిక రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ కీలక నేత బీఆర్ఎస్‌లో చేరడం కాంగ్రెస్ శ్రేణుల్లో నిరాశను మిగిల్చగా, బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపింది.

# 11వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారం

**ప్రజలే మా బలం -- ప్రజల మా మార్గం**

**మన డివిజన్ అభివృద్ధి నా బాధ్యత**

**బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి ఏరుకొండ కావ్యశ్రీ హరి**

**నల్గొండ జనవరి 4 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా బిజెపి 11వ డివిజన్ న్యూ మారుతి నగర్, తెలంగాణ కాలనీ ,చంద్రపురి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తనను ఒక్కసారి ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించలని 11వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి ఏరుకొండ కావ్య శ్రీ హరి ఓటర్ల ను కోరారు .ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో మన



డివిజన్ కి కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా మంజూరు చేపించుకొని మన డివిజన్ పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ ,నిర్మించి అలాగే మంచినీటి సమస్యలను కూడా తీర్చుతానని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించి మన డివిజన్ ను అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమగోని దినేష్ గౌడ్, ఓం ప్రసాద్, రేవెల్లి కిరణ్, అనిమల్ యాదగిరి,కమ్మపాటి రాజు, రాము, కమ్మంపాటి తరుణ్,అయితేరాజు నాగేశ్వరి, మహేష్ ,వెంకన్న, నాగమణి అంశమ్మ, పరమేశ్వరి,మంజుల, భార్గవి, స్వప్న, పరమేశ్వరి, అండాలు, పార్వతమ్మ, వెంకటమ్మ తదితర నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలన కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి: పోలోజు శ్రీధర్ బాబు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి )**

అవినీతి లేని పాలన కోసం కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ బలపరిచిన 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పోలోజు శ్రీధర్ బాబు ఓటర్లను అన్నారు. బుధవారం 11వ వార్డులో బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవినీతి లేని పాలన అందించడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 11వ వార్డుకు చెందిన వ్యక్తిగా కాలనీ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా



తీసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే నాయకుడిగా సేవలందిస్తానని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుంటేనే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ 14 వ వార్డు అభ్యర్థి కందుల కోటేశ్వరరావు అన్నారు**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డ్ లో బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, ఓటు వేసి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, ప్రజలు ఈసారి తనకు మద్దతు తెలపాలని కోరారు. అవార్డు ప్రజలు పాల్గొన్నారు.



# వార్డు ప్రజల సేవకే రాజకీయాల్లోకి వచ్చాను

## జుకూరి విజయ, అంజయ్య



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జుకూరి విజయ, అంజయ్య బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోసం కాకుండా, వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేసేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. వార్డులో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# హోరాహోరీ ప్రచారంలోనూ.. విరిసిన ఆత్మీయత

## రాజకీయ వైరం పక్కన పెట్టి.. అభ్యర్థుల ఆత్మీయ ఆలింగనం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడపురపోరులో పోటాపోటీగా ప్రచారం సాగిస్తున్న అభ్యర్థులు తమ సంస్కారాన్ని చాటుకున్నారు. 24వ వార్డు గులాబీ అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు, హస్తం అభ్యర్థి చలపాటి శివకృష్ణ (స్టీల్ షాప్,) ప్రచార పర్వంలో ముఖాముఖి తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆత్మీయంగా కౌగిలించుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎన్నికలు కేవలం ఐదేళ్ల కోసమేనని, స్నేహబంధం శాశ్వతమని వారి తీరు నిరూపించింది. వీరితో పాటు పక్కనే ఉన్న 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వాడపల్లి రంగమ్మ కూడా సరదాగా గడిపారు. ఈ దృశ్యాన్ని చూసిన వార్డు ప్రజలు "రాజకీయాలంటే ఇలా ఉండాలి" అంటూ ప్రశంసించారు. అనంతరం ఎవరి ప్రచారంలో వారు నిమగ్నమయ్యా



# మిర్యాలగూడ ను జిల్లా చేయండి.. అభివృద్ధికి నిధులు ఇచ్చి ఆదుకోండి..!

## సీఎంను కోరిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ మిర్యాలగూడను ప్రత్యేక జిల్లా చేసేందుకు కృషి చేయాలని, అభివృద్ధికి నిధులు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు వద్ద ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల మొట్టమొదటి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల గురించి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ విన్నవించారు. ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకరించాలని, నర్సింగ్, ఐఐటి కాలేజీలు ఏర్పాటు చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ ను తొలగించి ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించాలన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం షాది ఖానాల ఏర్పాటు, క్రైస్తవుల కోసం ప్రార్థన మందిరాలు, సమాధుల స్థలాలు ఇచ్చేందుకు సహకరించాలన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దామరచర్ల మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణ తీర ప్రాంతాలైన వాడపల్లి, అడవిదేవులపల్లి లో ఉన్న పుణ్యక్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆటవీ భూములలో సాగు చేసుకుంటున్న రైతులకు అసైన్ కమిటీ వేసి పట్టాలు మంజూరు చేసేలా కృషి చేయాలన్నారు.

కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే :- ఈ సందర్భంగా ఇటీవల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు తనతో పాటు తన కుటుంబం పై పేటియం బ్యాచ్ లతో సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గద్గత స్వరంతో కన్నీరు పెట్టి ఆవేదన వెలుగుచ్చారు. సామాన్య కార్యకర్తలకు న్యాయం చేసేందుకు తన కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారే కానీ, పదవుల కోసం కాదన్నారు. స్పష్టం చేశారు. మిర్యాలగూడ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీకి విధేయతగా పనిచేస్తానన్నారు.

# కోదాడ గాంధీనగర్ 34వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## గంధం శ్రావణి యాదగిరిని గెలిపించాలి -- చింతాబాబు మాదిగ ఘాటు పిలుపు

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని గాంధీనగర్ 34వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, పార్టీ అభ్యర్థి గంధం శ్రావణి యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ ఘాటు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన, దళిత వర్గాల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం నిలదీసే నాయకత్వం గంధం శ్రావణి యాదగిరికి ఉందని, వార్డు అభివృద్ధి ఆమె చేతుల్లోనే సురక్షితమని పేర్కొన్నారు. 34వ వార్డును అన్ని



రంగాల్లో ముందుకు తీసుకెళ్లే శక్తి ఆమెకే ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక పాలనకు తగిన గుణపాఠం చెప్పే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయమే ప్రజల గెలుపు అని, ఎమ్మార్పీఎస్ యువత కాంగ్రెస్‌కు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పిడమర్తి బాబురావు మాదిగ మాట్లాడుతూ... దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. 34వ వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని... కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు సమిష్టిగా పనిచేయాలని నినాదాలు చేశారు. కోదాడ రాజకీయ వాతావరణం వేడెక్కిందని, గాంధీనగర్ 34వ వార్డు ఫలితం కాంగ్రెస్‌కే అనుకూలంగా మారుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆర్ఐఈ శిక్షణకు గుండాల ఉపాధ్యాయుడు ఎంపిక

**గుండాల, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**



బెంగళూరులోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ (ఆర్ఐఈ)లో నిర్వహించనున్న కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సీఈఎల్టీ) శిక్షణకు తెలంగాణ రాష్ట్రం నుంచి 50 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఇందులో గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు కొలపెద్ది రాజకుమార్ ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఫిబ్రవరి 5 నుండి మార్చి 6 వరకు 30 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇంగ్లీష్ బోధనలో ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.

# షేక్ మాహిరుద్దీన్ జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)**

మానవ సేవే మహత్తర సేవ అనే సందేశంతో మునగాల మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన షేక్ మాహిరుద్దీన్ జ్ఞాపకార్థం ముకుందాపురం లోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ప్రేమాభిమానాలతో భోజనం వడ్డిస్తూ ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు వృద్ధులకు ఆనందాన్ని కలిగించడమే కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వృద్ధులతో కాసేపు గడిపి వారి ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, షేక్ నాగుల్ మీరా, షేక్ షఫద్దీన్, షేక్ రఫీ, పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ కంచుకోట ముక్తాపూర్.. ఇద్దరు అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ 1, 2 వార్డుల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్తాపూర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందని అన్నారు. ముక్తాపూర్ గ్రామం ప్రేమగాళ్ల ఊరుగా పేరొందిందని, గతంలో తాను ఓడినప్పటికీ ఈ గ్రామం తనకు మంచి మెజారిటీ ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు ధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి అని ప్రశంసించారు. ముక్తాపూర్ గ్రామంలో మంచి నాయకత్వం ఉందని, భూదాన్ పోచంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా పవర్ యువజన సంఘం భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, రెడ్డి సంఘం భవనాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్



అభ్యర్థులు 1వ వార్డు నుంచి గుండ్ల నవనిత వేణు గౌడ్, 2వ వార్డు నుంచి కొండమడుగు ఎల్లస్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత్ లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, ధారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడు నార్లకంటి రాంరెడ్డి, ఇట్టామోని మహేష్, కాంగ్రెస్ శ్రేణులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాప్ పద్ధతితో యూరియా అగచాట్లు - - రైతుల ఆందోళన

**మునగాల, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి**

మునగాల మండలంలో రైతులు తీవ్ర యూరియా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. నాట్లు వేసి నెల రోజులు దాటినా పంటలకు అత్యవసరమైన యూరియా అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట కీలక దశలో ఉండగా యూరియా లేకపోవడంతో దిగుబడులు దెబ్బతినే ప్రమాదం నెలకొంది. యూరియా దోపిడీని అరికట్టాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం యాప్ ద్వారా మాత్రమే యూరియా కొనుగోలు చేయాలనే విధానాన్ని అమలు చేసింది. అయితే క్షేత్రస్థాయిలో ఈ వ్యవస్థ రైతులకు మేలు చేయడం కన్నా మరింత ఇబ్బందులను కలిగిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. “యాప్ ఎంట్రీ లేదు”, “సిస్టమ్ డౌన్”, “సర్వర్ పని చేయడం లేదు”, “మీ మొబైల్ ద్వారా బుక్ చేసుకోండి” అంటూ ఎరువుల దుకాణాల చుట్టూ తిప్పుతున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు యూరియా రవాణా సక్రమంగా లేక గోడౌన్ల నుంచి గ్రామాలకు స్టాక్ సకాలంలో చేరడం లేదని చెబుతున్నారు. బుధవారం మునగాల పీఏసీఎస్‌లో యూరియా పంపిణీ చేపట్టగా, యాప్ ద్వారా బుకింగ్ చేసుకోలేని రైతులు నిరాశకు గురయ్యారు. సొసైటీకి




వచ్చిన యూరియా కేవలం 38 సెకన్లలోనే పూర్తిగా బుక్ అయిపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాప్ ద్వారా ఇతర మండలాలకు చెందిన రైతులు ఇక్కడికి వచ్చి యూరియా తీసుకెళ్తుండడంతో స్థానిక రైతులకు సరిపడా యూరియా అందడం లేదని ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితిని కొందరు ఎరువుల దుకాణదారులు అవకాశంగా మార్చుకుని యూరియాను బహిరంగంగా ఇవ్వకుండా, వెనుకదారుల్లో రూ.350 నుంచి రూ.400 వరకు అక్రమ ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన యాప్ వ్యవస్థే ఇప్పుడు రైతులకు శాపంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ఏఓ, సొసైటీ సీఈఓ రైతులను సమాధానపరచడానికి ప్రయత్నించినా, వారు వినిపించుకోలేదని సమాచారం. పాత విధానం ప్రకారం నేరుగా యూరియా పంపిణీ చేయాలని, యాప్ లోపాలను వెంటనే సరిచేసి యూరియా సరఫరా--రవాణా వ్యవస్థను గాడిలో పెట్టాలని, అక్రమ ధరలకు విక్రయించే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వార్డు అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి

### గుండపూనేని పద్మావతి నాగేశ్వరరావు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో తనను కౌన్సిలర్‌గా గెలిపించిన వార్డు ప్రజల నమ్మకాన్ని



నిలబెట్టుకుంటూ, శక్తివంచన లేకుండా వార్డు అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు ఈసారి కూడా హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం -- రోడ్డు పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**మునగాల ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):-**



మునగాల మండలం నారాయణగూడెం గ్రామంలో డ్రైనేజ్ నుండి వచ్చే నీరు రోడ్డు మీద నిల్వ ఉండటంతో గ్రామస్తులకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పాత రహదారిని తొలగించి కొత్త గుంతలు (గట్టులు) వేసి రోడ్డు పునర్నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. డ్రైనేజ్ నీరు రోడ్డు మీద నిల్వ కాకుండా సరైన మార్గంలో వెళ్లేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గ్రామస్తులకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు వివరించారు.

# టీఎన్జీవో మండల అధ్యక్షుడుగా సర్వర్ నాయక్

ఆలేరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి )

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా సర్వర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జెయింట్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి మహేష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాహుల్ రెడ్డి వారికి నియామక పత్రం అందజేశారు.బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనకరాజు ఉపాధ్యక్షులు స్వప్న ట్రెజర్ సోమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలి

### బిజెపి నాయకులు చిలకముడి రవి కిరణ్

**అనంతగిరి, ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి):**

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని బిజెపి నాయకులు చిలకముడి రవి కిరణ్ అన్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ఈనెల 8వ తేదీన జరగబోయే గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు మండల వ్యాప్తంగా చుట్టుపక్కల గ్రామాల వారు జాతరలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో విచ్చేస్తారని అన్నారు. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటున్న గంగమ్మ జాతరను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలని మన కోరారు. గ్రామ యువత జాతర కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గంగమ్మ జాతర ప్రతి ఒక్కరికి సంబంధించినది కావున



గ్రామస్తులు పార్టీలకతీతంగా కుల మతాల భేదాలు లేకుండా నిర్వహించుకోవాలని అన్నారు.

# కబడ్డీ క్రీడాకారిణి శ్రీజకు ఘన సన్మానం

### రాష్ట్ర జట్టులో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం గర్వకారణం



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ క్రీడాకారిణి, కేఆర్ఆర్ కళాశాల విద్యార్థిని శ్రీజ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 72వ సీనియర్స్ మహిళా జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయం అని కళాశాల ప్రిన్సిపాల్ హడస రాణి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహా రావులు అన్నారు.బుధవారం కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో శ్రీజకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగడం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. శ్రీజ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, అధ్యాపకులు అప్పారావు, ఇస్మాయిల్, సైదిరెడ్డి, యాదమ్మ పాల్గొని క్రీడాకారిణిని అభినందించారు.

# బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా పూదరి ధనంజన్




నాంపల్లి, ఫిబ్రవరి,04(ప్రజా జ్యోతి):మునుగోడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా నాంపల్లి మండలానికి చెందిన పూదరి ధనంజన్ ని బుధవారం నియమించారు. ఆయన నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం, తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం, రానున్న బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన జోనల్ ఇంచార్జి బొడ్డు కిరణ్,జిల్లా అధ్యక్షులు రవి శంకర్ మరియు మునుగోడు నియోజకవర్గ సీనియర్ నాయకులు సామ్రాట్ కిరణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, నాయకులు సాయి తేజ, కళ్యాణ్, పాల్గొన్నారు.

# మల, మూత్ర, జననావయాలు లేకుండా పుట్టిన ఆడ దూడ

### :ఆత్మకూరు మండలం లో అత్యంత అరుదైన ఘటన.

### :శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ మల మూత్ర ద్వారాలు ఏర్పాటుతో దూడకు జీవం పోసిన అసిస్టెంట్ డైరెక్టర్ డా, పి పెంటయ్య

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**

కోదాడ, సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండల పరిధిలోని నసీంపేట గ్రామానికి చెందిన గుండపునేని రవీందర్ రావు ఇంట్లో గేదె మంగళవారం దూడను పెట్టగా విచిత్రంగా పుట్టిన దూడ కి మల, మూత్ర ద్వారాలు, జననావయాలు లేకుండా పుట్టింది. అది ఆడ దూడో మగ దూడో కూడా తెలియకుండా రైతు ఆందోళనకు గురయ్యాడు. వైద్యం కోసం సూర్యాపేట ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ని సంప్రదించగా దూడను పరిశీలించి అత్యవసర శస్త్ర చికిత్సకై దూడను కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలకు పంపించారు. దూడను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా,పి పెంటయ్య మల మూత్ర ద్వారాలు, జననావయాలు జన్యులోపాల వలన పుట్టుకలోనే తయారీ కాలేదని గుర్తించి, ఉన్న బాహ్య లక్షణాల ఆధారంగా ఆడ దూడగా నిర్ధారించి అప్పటికే ఒకరోజు గడవడంతో మల మూత్రాలు నడవక పొట్ట ఉబ్బి దూడ నొప్పితో విలవిలలాడుతుండగా దూడ పొట్ట తెరిచిన తరువాత మల ద్వారం చివరివరకు ఏర్పాటు కాకుండా మధ్యలోనే ఉండిపోవడం తో దానిని అంతవరకు కత్తిరించి , అట్టి పేగుని పొట్ట లోపలి నుండి వెనుకకి లాగి మలద్వారం ఉండాల్సిన ప్రాంతం లో కృత్రిమ ద్వారం ఏర్పాటు చేసి కత్తిరించిన పేగుని కృత్రిమ మలద్వారం ద్వారా బైటకు అతికించి కుట్లు వేసి శాశ్వత మలద్వారం ఏర్పాటు చేయడం జరిగింది. మూత్రాశయం లోనికి మనుష్యులలో వాడే మూత్ర నాళికా గొట్టాన్ని అమర్చి తిరిగి పొట్టకు కుట్లు వేసి అతికించి మూత్రం సాఫీగా నడవడానికి కృత్రిమ ద్వారం ఏర్పాటు తో దూడ పొట్ట నొప్పి తగ్గి ఉపశమనం పొందేలా విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ జన్యులోపాల కారణంగా పుట్టుక తోనే ఇలాంటి సమస్యలు, వస్తుంటాయి అని, మల ద్వారం లేకుండా దూడలు పుట్టడం కొంతవరకు జరుగుతూనే ఉన్నా ఆడ దూడలో బాహ్య జననాంగాలు లేకుండా , మూత్ర ద్వారం లేకుండా పుట్టడం మాత్రం అత్యంత అరుదని లక్షల్లో ఒకటో రెండో మాత్రమే ఇలా పేడ ద్వారం, జననాంగాలు, మూత్ర నాళం లేకుండా పుడతాయని అని అన్నారు .ఈ శస్త్రచికిత్స లో చిలుకూరు మండల పశువైద్యాధికారి డా కొండా వీరారెడ్డి, కాపుగల్లు పశువైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా: దేప రమ్య రాజు



**చౌటుప్పల్,ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతోని వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని 10వ వార్డు అభ్యర్థి దేప రమ్య రాజు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 10వ వార్డులో గడపగడపకు తిరుగుతూ సమస్యలను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఒక్కసారి ప్రజా సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అధికార పార్టీ కి ఓటు వేయడం ద్వారా వార్డు అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. 10వ వార్డు సభ్యులకు అందుబాటులో ఉండే తనను ఆదరించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన

### కొమరబండలో 18 మందిపై కేసు నమోదు

### రూరల్ ఎస్ఐ సిహెచ్. గోపాల్ రెడ్డి

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 04( ప్రజా జ్యోతి )**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కొమరబండ గ్రామంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోదాడలోని 11వ వార్డు అభ్యర్థుల ఉపసంహరణ మరియు ఏకగ్రీవం అంశంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కొమరబండ గ్రామస్తులు కొందరు రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.పోలీసులు ఎంత నచ్చచెప్పినా వినకుండా, సుమారు అరగంట పాటు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు కోదాడ రూరల్ ఎస్ఐ సిహెచ్. గోపాల్ రెడ్డి తెలిపారు.

**ఎస్ఐ హెచ్చరిక:**

ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించినా, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవు.



ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా స్టేటస్‌లు పెట్టినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వారిపై నిఘా ఉంచి ఎలక్షన్ కేసులు నమోదు చేస్తాం" అని ఎస్ఐ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నిబంధనల మేరకు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# శీర్షిక అంతిమ యాత్ర

**ఆలేరు ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి)**

మంచితనాన్ని మంటకలిపి పైకం వెనకాల పరుగెత్తి
పరుగెత్తి అలసిపోయి కట్టెల పాన్పుపై ఆదమరిచి
కనురెప్పలు అర్పి నిదప్రోతున్న ఓ మనిషి
నీ వెంట ఏమి రాదు అని గ్రహించిలేక పోయినావు
చివరి అంతిమ యాత్రలో మోయడానికి
నేను అంటే నేను అని పోటీపడాలి అలా బత్రకాలి

నీ బంధుగణంకోసం, నీ రక్తసంబంధం కోసం
నీ వాళ్ళ కోసం కుళ్ళు కుతంత్రాలు చేసి
కూడబెట్టిన నీ పైకంపై డేగలా వాలారే తప్ప
ఒక్కరు కూడా నీ దరిదాపుల్లోకి రాలేదు
చివరి అంతిమ యాత్రలో మోయడానికి
నేను అంటే నేను అని పోటీపడాలి అలా బత్రకాలి

బందుజనం స్మశానం వరకు....
తలపై రూపాయి నాణెం ఒంటిపై తెల్లని వస్త్రం
నోట్లో గుప్పెడు బియ్యం నీతో కలిసి బూడిద
అయితాయే తప్ప నీతో కలిసిరావు
ఒక్క నీ మంచితనం తప్ప అదితెలుసుకో లేక
పోయావా ఓ మనిషి..!
చివరి అంతిమ యాత్రలో మోయడానికి
నేను అంటే నేను అని పోటీపడాలి అలా బత్రకాలి

సంపాదించు కోవాల్సింది కేవలం ఆస్తిఅంతస్తులు
మాతమే కాదు నలుగురు మిత్రులని కూడా
అని మరచి పోయావా ఓ మనిషి..!
చివరి అంతిమ యాత్రలో మోయడానికి
నేను అంటే నేను అని పోటీపడాలి అలా బత్రకాలి

నీకు చేతనైతే నలుగురికి సాయంచేయి, కానీ
కీడు మాత్రం చేయకు అని కోరుకుంటూ



## మంజుల పత్తిపాటి

మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం.

# ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న డాక్టర్ కోడి శ్రీనివాస్

## పేద ప్రజలను ఆదుకునే దయ ఉన్న దానకర్ణుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)**

చండూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు, డాక్టర్ కోడి శ్రీనివాసులు గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కార్యక్రమానికి ముందు నడుచుదామని నేను అధికార కోసం కాకుండా పేద ప్రజలకు సహాయం చేయాలని లక్ష్యంతో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గతంలో పేద ప్రజలకు సహాయం చేసిన గుణం ఉన్న నాయకుడని గుర్తుంచుకొని మద్దతుగా అవార్డు చెందిన కాలనీ యువకులు ప్రజలు ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాకు మళ్లీ మళ్లీ చేయాలని ఘన విజయానికి ముందు ఉంటామంటూ హామీ ఇవ్వడం జరిగింది.





# హాస్టలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి





## స్వీయ రక్షణ పై అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీ**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ): హాస్టల్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నిరంతరం అన్ని సౌకర్యాలుఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లను ఆదేశించారు.బుధవారం అయన మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల సంక్షేమ హాస్టల్ (ఏ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ గదులు, స్టోర్, కిచెన్లను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం, బియ్యం, ఇతర వంట సామాగ్రిని తనిఖీ చేశారు.మెనూ,స్టాక్ రిజిస్టర్ నుపరిశీలించారు. సిబ్బందిని వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని బాగా చదువుకోవాలన్నారు. అంతేకాక స్వీయ రక్షణ పై పలు సూచనలు చేశారు.హాస్టల్లో టీఎస్ఈ ఐడబ్ల్యుసి నిధులద్వారా హాస్టల్ లో మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే ధ్యేయం

**సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 04( ప్రజాజ్యోతి)**

గ్రామ అభివృద్ధి ధ్యేయంగా గ్రామ రెవెన్యూ లో గల నీటి సమస్యలపై నీటిపారుదల శాఖ అధికారులతో బుధవారం రివ్యూ



ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు.మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గ్రామ గ్రామపంచాయతీ ఆఫీసులో నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ నాగభూషణరావు, నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ సత్యనారాయణ, నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీరింగ్ సువర్ణ రేఖ, ఏఈ అధికారులతో రివ్యూ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ చెరువు శివారు హద్దులు, చెరువు అలుగు బ్రిడ్జి, ఎన్ఎస్పి కాలువ, ఈటి మరమ్మతుల అభివృద్ధి కోసం రివ్యూ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం చెరువు శివారు, ఎన్ఎస్పి కాలువను ఇరిగేషన్ అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి సర్పంచ్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎస్ జీవిత, వార్డు మెంబర్లు బండి చినకోటయ్య, మాడూరి కృష్ణారావు, పి సూర్యనారాయణ, ఇర్ల శ్రీనివాసరెడ్డి, జి గోపి, బి సైదులు, కుర్రి వెంకన్న, కాసాని శ్రీను, కాసాని సత్యం, అంచూరి చైన్నారెడ్డి, ఇర్ల వరాల్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి, శ్యామకూరి గురవయ్య, కొండ ధనమూర్తి, పోశం శ్రీను, ముసిని శ్రీను శెట్టి అప్పారావు, మహేష్, రాములు, బి శ్రీను, ఇర్ల సీతారామరెడ్డి, జె నాగప్రసాద్, బుచ్చాలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మహాలక్ష్మి పథకం

**అనంతగిరి, ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):**

అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమం లో భాగంగా ఎంతోకొంత నగదును ఆడబిడ్డ తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... గ్రామస్తులు. దానిలో భాగం ఈరోజు గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య ఆధ్వర్యంలో తేది 4, ఫిబ్రవరి 2026 న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం నందు మన ఊరు మహాలక్ష్మి పథకం క్రింది ఐదుగురు చిరంజీవులకు కానుకలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ సబ్ పోస్ట్ మాస్టర్ కుమార్ మాట్లాడుతూ ఈ మా ఊరి మహాలక్ష్మి పథకం గ్రామంలో మంచి పథకం అని ఇలాంటి పథకాల వల్ల గ్రామంలో చైతన్యం పెరుగుతుందని ఆడబిడ్డ తల్లిదండ్రులకు కొంత అధిక భారం తగ్గుతుందని ఇలాంటి కార్యక్రమాన్ని నడుపుతున్న వాలంటీర్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న స్కూలు హెడ్మాస్టర్ సుధాకర్, రంగాపురం హెడ్మాస్టర్ ఏడుకొండలు మరియు మా ఊరి మహాలక్ష్మి పథకం వాలంటీర్లు, మహిళలు గ్రామపతులు సంఖ్యలో పాల్గొన్నారు.




# మంది ఫోన్లు చాటుగా వినే లుచ్చా.. జాతిపిత ఎట్లా అయితడు...!

## కెసిఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( ప్రజాజ్యోతి ):**

ఫోన్ ట్యాపింగ్ తో మంది ఫోన్లను చాటుగా వినే లుచ్చా జాతిపిత ఎలా అవుతాడంటూ బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ ఆశం లో అడ్డంగా దొరికిపోయి సిట్ విచారణకు ఆదేశిస్తే తెలంగాణ జాతిపితకు ఎలా నోటీసులు ఇస్తారంటూ బి ఆర్ఎస్ నాయకులుమాట్లాడుతున్నారని మంది ఫోన్లు వినే లుచ్చా జాతిపిత ఎలా అవుతాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బహిరంగ సభలో బిఆర్ఎస్ అధినేత పై నిప్పులు చెరిగారు రేవంత్ రెడ్డి. తెలంగాణకు కెసిఆర్ జాతిపిత ఎలా అవుతాడని ప్రశ్నించారు. తెలంగాణ కెసిఆర్ ఒక్కడి వల్ల రాలేదని, 1100 మంది విద్యార్థుల బలిదానంతో ప్రాణ త్యాగంతో వచ్చిందన్నారు. ఆత్మ బలిదానం చేసిన అమరుల కుటుంబాలను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కు కనీస ప్రాధాన్యత కల్పించలేదన్నారు. తెలంగాణకు జాతిపిత అయితే గియితే ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతారన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా, కేంద్రంలో ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అవుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు, సినీ తారలుపారిశ్రామికవేత్తలు,న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులు, చివరికి మొగుడు పెళ్ళాల ఫోన్ సంభాషణలను దొంగ చాటుగా వినే లుచ్చా కేసీఆర్ జాతిపిత ఎలా



అవుతాడంటూమండిపడ్డారు.ఇంకా తెలంగాణ పోలీసులు మంచివారు కాబట్టి కేవలం నోటీసుల తోటే వదిలారని,లేదంటే ముసుగు వేసి దొంగలా దర్యాప్తుకు తీసుకుపోవాల్సి ఉండే దని అన్నారు. పదేళ్ల పాలనలో మాయ మాటలతో కోట్లాది రూపాయలు వెనకేసుకున్న కెసిఆర్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. కెసిఆర్ ను అరెస్టు చేస్తే తెలంగాణ యావత్తుకు అవమానముంటున్న టిఆర్ఎస్ నాయకులు అక్రమంగా కేసీఆర్ సంపాదించిందంతా తెలంగాణ ప్రజలకు పంచాలన్నారు. తామొచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ వారికి లేదన్నారు. విజ్ఞత గల పట్టణ ప్రజలు టిఆర్ఎస్ వాళ్ళ మాటలకు నమ్మి మోసపోవద్దన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్కు ఓటెయ్యాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజలే మా బలం- ప్రజాసేవే మా ధ్యేయం**

**మన డివిజన్ అభివృద్ధి నా బాధ్యత**

**15వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పెరిక నాగరాజు**

**మంత్రి కోమటిరెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తా**

**నల్గొండ జనవరి 4 (ప్రజా జ్యోతి)**





నలగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 15వ డివిజన్లలో ప్రజాస్వామ్య పండుగ వాతావరణం నెలకొంది. చర్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెరిక నాగరాజు గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి చేసే దిశ లో తీసుకువెళ్తానని అదేవిధంగా డివిజన్లో మౌలిక వసతులు, పారిశు ధ్యం, తాగునీటి సరఫరా, స్మశాన వాటిక, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలనే సంకల్పంతో అభ్యర్థి ఇంటింటా ప్రచారం నిర్వహించగా, ఓటర్లు కూడా అవగాహనతో ఈ ఎన్నికలు నగర అభివృద్ధికి కొత్త దిశ చూపుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో.. పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్యానికి బలాన్ని చాటారు.

# కాంగ్రెస్ కుటిల రాజకీయాలు మానాలి

**బిఆర్ఎస్ యువజన నాయకుడు సతీష్**

**పాలకవీడు, జనవరి 4(ప్రజా జ్యోతి):**



ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లతో పోటీ పడలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, బెదిరింపులతో ఏకగ్రీవాల ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు పోటీలో నిలబడితే, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు అందరూ ఓడిపోతామని భయంతోనే బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను బెదిరించి డబ్బు ప్రలోభాలు చూపి అయినా లొంగకపోతే పోలీసులను అడ్డుగా పెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుంది అని మండిపడ్డారు. కార్యక్రమంలో హనుమ. వెంకటేశ్వర్లు. వీరబాబు హనుమంతు. మురళి.సిద్దు. తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి వార్డును అభివృద్ధి చేస్తా:

**23 వా వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిని వాడపల్లి రంగమ్మ**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 ( ప్రజాజ్యోతి )**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, 23వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను ఎన్నికల బరిలో నిలిచానని కోదాడ మున్సిపాలిటీ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థిని వాడపల్లి రంగమ్మ తెలిపారు. బుధవారం ఆమె తన వార్డులో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో ప్రచారం ప్రారంభం:**

ప్రచారానికి ముందు వార్డులోని గణనాథుని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం సాగించారు. ప్రచారంలో భాగంగా ఆమె గడపగడపకూ వెళ్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను, హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రంగమ్మ మాట్లాడుతూ.. "వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాను. అభివృద్ధిని చూసి ఓటెయ్యండి. నన్ను ఆశీర్వదిస్తే వార్డులో ఉన్న డ్రైనేజీ, రహదారులు, తాగునీటి వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యత క్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు మహిళా మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రంప్ నిర్ణయం ఎఫెక్ట్... బెంగళూరులో గూగుల్ భారీ క్యాంపస్!

**హెచ్1బీ వీసాల జారీకి అమెరికా కొత్త నిబంధనలు**

**టెక్ కంపెనీలకు భారంగా విదేశీ ఉద్యోగుల నియామకం**

**లక్షల చదరపు అడుగుల్లో బెంగళూరులో క్యాంపస్ ఏర్పాటుకు గూగుల్ సిద్ధం**

**హైదరాబాద్,**

టెక్ దిగ్గజం గూగుల్ బెంగళూరులో భారీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. హెచ్1బీ వీసాల జారీకి అమెరికా కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. దీంతో విదేశీ ఉద్యోగుల నియామకం టెక్ కంపెనీలకు భారంగా మారింది. దీనితో గూగుల్ కీలక చర్యలు చేపట్టింది. వీసాలు, ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా, భారత్‌లో కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు సిద్ధమైంది.బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం, దేశంలోనే అతిపెద్ద టెక్ హబ్ అయిన బెంగళూరులోని వైట్ ఫీల్డ్‌లో గూగుల్ లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో కొత్త కార్యాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైంది. 20 వేల మంది ఉద్యోగుల కోసం ఈ క్యాంపస్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ఆఫీస్ టవర్‌ను గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ లీజుకు తీసుకుందని, మరో రెండు టవర్ల కోసం చర్చలు జరుపు తున్నట్లు తెలుస్తోంది. ఈ మూడు టవర్లు 24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలుస్తోంది.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**14వ డివిజన్ లో ఇంటింటికి ప్రచారం**

**నాయకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న**

**14వ డివిజన్ బి ఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బొజ్జ వెంకటయ్య**

**నల్గొండ జనవరి 4 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 14వ డివిజన్ పరిధిలోని చర్లపల్లి లో బి ఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బొజ్జ వెంకటయ్య విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి ఓటు వేసి ఆశీర్వదించి నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మా అమ్మ నల్గొండ మండల మండల ఎంపీపీగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆమె బాటలో నేను కూడా ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలకు కృషి చేస్తూ ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని నా గెలుపుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు





తెలియజేస్తున్నామని అన్నారు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆశీస్సులతో ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దైద సురేందర్ రెడ్డి ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సైదిరెడ్డి జేరిపోతుల బిక్షం, బుర్ర సైదులు, ముక్క మూల నగేష్ ఎండి సలీం, ఎండి బాబర్ ఎస్కే మన్సూర్, లింగయ్య, మోహన్ రెడ్డి, మల్లేష్ బెల్లం కట్ట శ్రీను ,నీర్నాముల సతీష్, ముక్కామల సైదులు మారయ్య బి ఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరికి అండగా మిర్యాల సోదరులు.. అభివృద్ధికి ఆదర్శ సేవలు

**అంగన్వాడీ--మహిళా సంఘ భవనాలకు భూమి పూజ**

**భూమి కొనుగోలుకు భారీ ఆర్థిక సహాయం చేసిన మిర్యాల సోదరులు**

**దాతల సహకారం అభినందనీయం : సర్పంచ్ పిల్లల సందీప్**

**వేములపల్లి ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):-**

ఉన్న ఊరంటే అమితమైన ప్రేమతో, గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం సేవలు అందిస్తున్న మిర్యాల సోదరులు మరోసారి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు. గతంలో పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం (ఆర్చి) నిర్మాణానికి, గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి మరమ్మత్తులకు, రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగే జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ భక్తి--సేవల సమన్వయానికి నిదర్శనంగా నిలిచిన వారు, ఈసారి ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం భూమి కొనుగోలుకు ముందుకొచ్చి గ్రామాభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని మరింత బలపరిచారు. వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేయగా, గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి తగిన స్థలాలు లేక ఇబ్బందులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఆమనగల్ గ్రామానికి చెందిన మిర్యాల రామ్మూర్తి, సుధాకర్, వెంకటేశ్వర్లు భూమి కొనుగోలు నిమిత్తం రూ.2 లక్షల 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాల సోదరులు మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమి అవసరమని ఆమనగల్ సర్పంచ్ పిల్లల సందీప్ కోరగానే, ఉన్న ఊరికి మేలు చేయాలనే సంకల్పంతో వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ... పుట్టిన గడ్డను మరిచిపోకుండా గ్రామ అవసరాలను గుర్తించి భారీ మొత్తంలో ఆర్థిక సహాయం అందించిన మిర్యాల సోదరులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వారి సహకారం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మిర్యాల సోదరులను సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాలెం రాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర



నాయకులు బంటు చుక్కయ్య గౌడ్, ఏఈ బిందు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లిఫ్ట్--21 చైర్మన్ మిర్యాల బిక్షమయ్య, వార్డు సభ్యులు దండం శ్రీను, ముండ్ల గంగయ్య, పెరుమాండ్ల నగేష్, కోల నాగరాణి, వల్లంపట్ల వెంకన్న, పెరుమాండ్ల రమణ, ఇటమల్ల వెంకన్న, నీరుడు జానమ్మ, కాంగ్రెస్ నాయకులు వల్లంపట్ల అబ్రహం, పిల్లల కృష్ణయ్య, కొడిదేల శంకర్, బిక్షమాచారి, కోటయ్య, బచ్చు జానయ్య, మోహన్, అంగన్వాడీ టీచర్లు కాంతమ్మ, అనిత, మహిళా సంఘం సభ్యులు నాగమణి, కలమ్మ, లలితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

